## ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేదిశగా ఎన్నికలు నిర్వహించాలి

◆ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్



వీసీలో పాల్గొన్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ రక్షితా కృష్ణమూర్తి

వనపర్తి, నవంబర్ 7: రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం దిశగా పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. కలెక్టరేట్ హాల్‌లోని వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర అబ్జర్వర్లతో కలిసి జిల్లా ఎన్నికల అధికారులతో ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై సమీక్షించారు. అనంతరం మాట్లాడుతూ.. నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైనందని, అభ్యర్థులు ఎవరో తెలిసిపోయిందని, అందుకని ఇక ఓటర్లను ప్రలోభపెట్టడానికి జరిగే కొంగొత్త మార్గాలను ఎప్పటికప్పుడు పసిగట్టాల్సిన అవశ్యకత చాలా ఉందని హెచ్చరించారు. ఎన్నికల బాధ్యతలు నిర్వర్తిస్తున్న ప్రతి అధికారి, కిందిస్థాయి సిబ్బంది తమకు అప్పగించిన బాధ్యతలను అంకిత భావంతో నిర్వర్తించాలని ఆదేశించారు. సువిధ యాప్, నామినేషన్ ప్రక్రియపై సమీక్షించారు. ఒక నియోజకవర్గంలో 15కంటే ఎక్కువ నామినేషన్లు దాఖలైతే సరిపడా బ్యాలెట్ యూనిట్లు సమకూర్చుకొని ఫస్ట్ లెవల్ చెకప్ పూర్తి చేసుకోవాలన్నారు. చిన్నచిన్న కారణాలు చూపెట్టి సువిధ యాప్ ద్వారా వచ్చిన ఆన్‌లైన్ దరఖాస్తులను తిరస్కరించుకుండా అనుమతులు ఇవ్వాలని తెలియజేశారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ.. ఇప్పటికే జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటస్టిక్ నిఘా బృందాలు పకడ్బందీగా విధులు నిర్వహిస్తున్నాయని, వీటిని మరింత పటిష్టంగా చేయబోతున్నామని తెలిపారు. కేవలం రోడ్డుపై వెళ్తున్న వాహనాలను పరిశీలించడమే కాకుండా ఓటర్ల ప్రలోభాలకు సంబంధించిన అన్ని అంశాలపై నిఘా పెట్టి ఛేధించే విధంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సీవిజిల్, 1950 ద్వారా వచ్చే అన్ని ఫిర్యాదులను 100నిమిషాల్లో పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. ఇంటిదగ్గరే ఓటింగ్‌కు సంబంధించి వనపర్తి నియోజకవర్గంలో ఇప్పటివరకు 386 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అర్హులైన దివ్యాంగులు, 80ఏండ్లు పైబడిన ఓటర్ల నుంచి ఫారం–12డి సేకరించామన్నారు. అనంతరం ఎస్పీ రక్షితాకృష్ణమూర్తి మాట్లాడుతూ.. ఎన్నికల విధులు అప్పగించిన ప్రతి అధికారి తమ బాధ్యతలను వందశాతం నిబద్ధతతో నిర్వర్తించేందుకు తమవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ తిరుపతిరావు, ఆర్డీవో పద్మావతి, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాల పోస్టర్ విడుదల

వనపర్తి, నవంబర్ 7: జిల్లాలో వానకాలం సీజన్‌లో వచ్చే వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను కలెక్టరేట్‌లో కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ తిరుపతిరావు, డీఆర్డీవో నర్సింహులు, పౌరసరఫరాల అధికారి కొండల్‌రావు, ఏవో భానుప్రకాశ్ పాల్గొన్నారు.

## గ్యార్వీలో పాల్గొన్న ప్రమోద్‌రెడ్డి



గ్యార్వీలో ప్రార్థనలు చేస్తున్న ప్రమోద్‌రెడ్డి

గోపాల్‌పేట, నవంబర్ 7: రేవల్లి మండలంలోని చెన్నారంలో సోమవారం రాత్రి ముస్లింలు నిర్వహించిన గ్యార్వీలో వనపర్తి నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్‌రెడ్డి పాల్గొన్నారు. ముస్లింలతో కలసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భీమయ్య, ఎంపీపీ సేనాపతి, సర్పంచ్ రమేశ్, జానకిరాంరెడ్డి, స్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్ అప్పగింత

గోపాల్‌పేట, నవంబర్ 7: మండలంలోని పొల్కెపహాడ్‌కు చెందిన సంగనమోని నర్సింహకు చెందిన సెల్‌ఫోన్ గతనెల 25న పోగొట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసునమోదు చేసిన పోలీసులు సీఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానంలో గుర్తించారు. మంగళవారం బాధితుడికి పోలీస్‌స్టేషన్‌లో సెల్ ఫోన్ అందజేసినట్లు ఎస్సై వెంటేశ్వర్లు తెలిపారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

◆ మంత్రి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి

◆ నియోజకవర్గంలో ముమ్మరంగా ప్రచారం



ఖిల్లా: ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి కూతురు ప్రత్యూష



లక్ష్మీదేవిపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి

గోపాల్‌పేట, నవంబర్ 7: ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ సర్కార్ పని చేస్తుందని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి అన్నారు. మంగళవారం ఆమె మండలంలోని కర్నమయ్యకుంట తండా, లక్ష్మీదేవిపల్లిలో కూతురు తేజస్వినితో కలిసి బీఆర్ఎస్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారం కోసం గ్రామానికి వచ్చిన వారికి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తండాలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేయడంతో మరింత అభివృద్ధి జరిగిందన్నారు. సాగునీటి రాకతో గ్రామాలు, తండాల్లో వలసలు ఆగిపోయాయన్నారు. అన్నివర్గాల ప్రజలను ఆదుకుంటున్న సీఎం కేసీఆర్ సర్కార్‌ను మరోమారు అధికారంలోకి తీసుకొద్దామన్నారు. అనునిత్యం ప్రజల మధ్యే ఉంటూ, ప్రజల సంక్షేమం కోసం పరితపించే మంత్రి నిరంజన్‌రెడ్డిని ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 9న వనపర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా మంత్రి నిరంజన్‌రెడ్డి నామినేషన్ వేయనున్నట్లు, పార్టీశ్రేణులు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భార్గవి, ఎంపీపీ సంధ్య, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, సర్పంచ్ రజని, ఎంపీటీసీ రత్నకుమారి, కోఆప్షన్ సభ్యుడు ఎండీ మతీన్, సింగిల్ విండో వైస్‌చైర్మన్ గువ్వల రాములు, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు కోదండం, గ్రామాధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, మహిళా కమిటీ అధ్యక్షురాలు అనురాధ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవి, నాయకులు కోటేశ్వర్‌రెడ్డి, రాజు, తిరుపతిరెడ్డి, చంద్రాయుడు, బంగారయ్య, నాగయ్య, మునీంద్ర, రాములు, బుచ్చయ్య, పులేందర్, నరేందర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి నిరంజన్‌రెడ్డిని గెలిపించుకుందాం

ఖిల్లాఘణపురం, నవంబర్ 7: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని మంత్రి నిరంజన్‌రెడ్డి కూతురు డాక్టర్ ప్రత్యూష ఓటర్లను కోరారు. మంగళవారం మండలంలోని సూరాయపల్లి, కమాలోద్దిన్‌పూర్, జగ్గయాపల్లిలో నాయకులతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆమెకు గ్రామాల్లోని మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఓటర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని, బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, అదేవిధంగా సీఎం కేసీఆర్ సహకారంతో మంత్రి నిరంజన్‌రెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపించారన్నారు. వ్యవసాయానికి సాగునీరు, వైద్యం, విద్య కళాశాలలు తీసుకొచ్చి రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న జిల్లాల సరసన నిలిపారని గుర్తుచేశారు. ఖిల్లా వలసల ఖిల్లాగా ఉండేదని కానీ మంత్రి కృషితో సాగునీటి రాకతో తిరిగి ఖిల్లాకే వలసలు పెరిగాయన్నారు. బీఆర్ఎస్, మంత్రి నిరంజన్‌రెడ్డిని గెలిపించుకొని మరింత అభివృద్ధిని సాధించుకుందామన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి మంత్రి గెలుపునకు కృషిచేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ ప్రచారంలో ముందుకుసాగారు. కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు ఉన్నారు.

### పెబ్బేరులో ముమ్మరంగా ప్రచారం

పెబ్బేరు, నవంబరు 7: పెబ్బేరు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం ఊపందుకుందని పట్టణ పార్టీ అధ్యక్షుడు దిలీప్‌రెడ్డి మంగళవారం చెప్పారు. ఇప్పటికే వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి కారుగుర్తుకు ఓటు వేయాలని కోరుతున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి మంచి స్పందన ఉందని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మంత్రి నిరంజన్‌రెడ్డి విజయం కోసం శ్రమిస్తున్నారని తెలిపారు.



పెబ్బేరులో ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు

## క్రీడల్లో జిల్లాకు మంచిపేరు తీసుకురావాలి



జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

వనపర్తి టౌన్, నవంబర్ 7: జిల్లాస్థాయికి ఎంపికైన క్రీడాకారులు ఉమ్మడి జిల్లాస్థాయిలో నిర్వహించనున్న క్రీడాపోటీల్లో తమ క్రీడా నైపుణ్యాన్ని కనబర్చి వనపర్తి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి సురేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బాలకిష్టయ్య క్రీడాప్రాంగణంలో జిల్లాస్థాయి క్రీడాకారుల ఎంపిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రన్నింగ్, హైజంప్, త్రో ఇతర క్రీడా పోటీలను నిర్వహించామని, 130 మంది బాలురు, 80 మంది బాలికలు పాల్గొన్నారన్నారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగే జిల్లా జోనల్ క్రీడల్లో పాల్గొననున్నారని ఆయన చెప్పారు. అంతకుముందు జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్‌కుమార్‌రెడ్డి, డీపీఆర్‌వో సతీశ్ క్రీడలను ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా క్రీడా పరిశీలకులు చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ విక్రమసింహారెడ్డి, హెచ్‌ఎం శ్రీనివాసులు ఉన్నారు.



క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై ‘ 1 ’ లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి. Cont. 7799955358, 7799955357

NT-MBNR

**WANTED**

★Wanted experienced teacher to teach Science subject for classes VI and VII. English medium background is must. Universal Central School, Mettugadda, Mahabubnagar. 9010133022.

NT-MBNR

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**DISTRIBUTORS WANTED**

★Wanted 4G బ్రాండ్ పరోటా (Parota) ప్యాకెట్స్ మార్కెటింగ్ మరియు సేల్స్ కొరకు మండలాలు మరియు జిల్లాల వారీగా డిస్ట్రిబ్యూటర్లు కావలెను. 8074422844.

NT-320905-All

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.

NT-314452

To Book your Classified 4 lines Advt

Rs. 200/- Only (B/W)

Additional Line 50/- Only

For Advertisement Enquiry Please Contact...

9182777641
9182777654
9182777794